## బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

### మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను సన్మానిస్తున్న గ్రామ అధ్యక్షుడు జంగయ్య

కొత్తూరు, జూన్ 21: బీఆర్ఎస్ బలోపేతానికి కొత్తూరు ఎన్నికైన బీఆర్ఎస్ గ్రామ కార్యవర్గం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సూచించారు. మండలంలోని పెంజర్లలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా జంగయ్య ఎన్నికైన సంరద్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతం దిశగా పనిచేయాలన్నారు. అలాగే లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ, మండలాధ్యక్షుడు కృష్ణయాదవ్, మండల ఉపాధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జైపాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భీమయ్య, పోచయ్య, శేఖర్, పెద్ద మల్లయ్య, షేక్ నూరుద్దీన్ పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యం

### ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల టౌన్, జూన్ 21: మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం భరోసా కింద 200 మంది మైనార్టీ మహిళలు, 5 మంది క్రిస్టియన్ లబ్ధిదారులకు శనివారం రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్‌తో కలిసి ఎమ్మెల్యే కాలె యాదయ్య కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశానికి మహిళలే ఆదర్శమన్నారు. మహిళలను అన్ని రంగాల్లో రాణించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీలు పాల్గొన్నారు.

## సర్వేయర్‌ను ఏర్పాటు చేయాలి



ఆర్డీవో సరితకు వినతిపత్రాన్ని అందజేస్తున్న సాజిద్

కేశంపేట, జూన్ 21 : మండలానికి సర్వేయర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం సంతాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు సాజిద్ షాద్‌నగర్ ఆర్డీవో సరితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాజిద్ మాట్లాడుతూ మండలానికి సర్వేయర్ లేకపోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి సర్వేయర్‌ను స్థానికంగా కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ విషయమై స్పందించిన ఆర్డీవో తగిన చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారని వివరించారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

పెద్దఅంబర్‌పేట, జూన్ 21: యూనికార్పస్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్దఅంబర్‌పేట లక్ష్మారెడ్డి పాలెంలోని వర్డ్ అండ్ డీడ్ క్యాంపస్‌లోని యూనికార్పస్ హాస్పిటల్‌లో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేస్తున్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే శిబిరంలో సాధారణ పరీక్షలతోపాటు బీపీ, షుగర్, రక్త, దంత, కంటి పరీక్షలు చేసి కండ్ల జోడ్లు, మందులు ఉచితంగా అందజేస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్‌కు కృషి చేయాలి

షాద్‌నగర్‌టౌన్, జూన్ 21: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సమస్య లేకుండా చూడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఫరూఖ్‌నగర్ మండలం నేరాళ్ల చెరవు గ్రామంలోని పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకునే విద్యార్థులతో పాఠశాల బాత్రూంలు కడిగించడం, కేశంపేట మండలం పాటిగడ్డ గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయులు తమ విధులకు సెలవు పెట్టి సొంత పనులపై వెళ్లడం సరికాదన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ శంకర్, తరుణ్, వినయ్, అశోక్ పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించాడు..

### ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు బాధితుడి ఫిర్యాదు

నందిగామ, జూన్ 21: నందిగామ మండలం మోత్కులగూడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కుమారుడు వానరసి నర్సింహ, అతడి కుటుంబ సభ్యులను అదే గ్రామానికి చెందిన జట్ట శంకరయ్య, అతడి కుమారుడు కులం పేరుతో దూషించడంతో పాటు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు నర్సింహ ఫిర్యాదు చేశారు. తనను తన కుటుంబ సభ్యులను ఇబ్బందులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

కొందుర్గు, జూన్ 21: పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు చౌదరిగూడా ఎస్ఐ విజయ్ శుక్రవారం తెలిపారు. చౌదరిగూడెం గ్రామ పరిధిలోని ఎండీ దస్తగిరి ఫామ్ హౌస్ దగ్గర దస్తగిరితో పాటు మరో ఐదుగురు భాస్కర్, లక్ష్మణ్, శ్రీనివాస్, సతీష్, రాజు పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం రావడంతో ఘటనా స్థలికి వెళ్లి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద రూ.5,26,340 నగదు, ఐదు సెల్ ఫోన్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## పెండింగ్ వేతనాలు ఇప్పించండి

కేశంపేట, జూన్ 21 : పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇప్పించాలని కోరుతూ పంచాయతీరాజ్‌శాఖ డిప్యూటీ డైరెక్టర్ సుధాకర్‌కు కేశంపేట మండల పంచాయతీ కార్మికులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేశంపేట మండలం నంచి హైదరాబాద్‌కు తరలివెళ్లి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్మికులకు వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ విషయమై స్పందించిన కమిషనర్ జులై నుంచి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేందుకు ఆర్థిక పరమైన అనుమతులకోసం పరిశీలిస్తున్నామని తెలిపినట్లు వివరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాజ్యం, మల్లయ్య, రంగారెడ్డి, రామచంద్రయ్య, రాజగోపాల్, మంగిలాల్, నారాయణ, సీతారాములు, రంజాన్, కోటేశ్వరరావు, పద్మమ్మ, యాదమ్మ, రవి, పాపయ్య, పారేశ పాల్గొన్నారు.



షాద్‌నగర్‌టౌన్: ప్రొఫెసర్ జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కడ్తాల్ : మండల కేంద్రంలో జయశంకర్ సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కొందుర్గు : ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

# స్ఫూర్తి ప్రదాత జయశంకర్ సార్


### ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పించిన వివిధ పార్టీల నేతలు

తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ జీవితం స్ఫూర్తి దాయకమని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మేధావులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన వైపు ప్రజలను చైతన్యం చేసిన ప్రముఖులు జయశంకర్ సార్ అని కొనియాడారు. ఆయన ఆశయసాధన దిశగా అందరూ ముందుకుసాగాలన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

- న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



ప్రొఫెసర్ జయశంకర్‌సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



చేవెళ్ల టౌన్ : ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు



మొయినాబాద్ లో జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీ ఆర్ ఎస్ నాయకులు



ఆమనగల్లులో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు, అధికారులు



కేశంపేటలో ప్రొఫెసర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు



మొయినాబాద్ : జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విశ్వకర్మ సంఘం నాయకులు



నందిగామలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గణేష్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి



పెద్దఅంబర్‌పేట: యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దఅంబర్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు, గ్రామస్తులు



మొయినాబాద్‌లోని కేజీరెడ్డి, అరిస్టాటిల్ పీజీ కళాశాలలో..

## యోగాతో మానసిక ప్రశాంతత

నిత్యం యోగా సాధనతో మానసిక ప్రశాంతతతోపాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని పలువురు యోగా గురువులు సూచించారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయా మండలాల పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా గురువులు యోగాసనాలు వేయించారు. అదే విధంగా వివిధ పార్టీల నాయకులు పాల్గొని యోగాసనాలు వేశారు.

- న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం సాంఘిక సంక్షేమ గురుకులా పాఠశాలలో యోగా ఆసనాలు వేస్తున్న విద్యార్థినులు



షాబాద్: పోతుగల్ పాఠశాలలో యోగాసానాలు వేస్తున్న విద్యార్థులు



షాద్‌నగర్‌టౌన్: డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయంలో యోగా చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో, వైద్య సిబ్బంది




ఇబ్రహీంపట్నం : దండుమైలారంలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



ఆమనగల్లులోని జూనియర్ సివిల్‌కోర్టు ఆవరణలో యోగా చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జీ స్వరూప



యాచారం : మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి యోగా నిర్వహిస్తున్న సీఐ కృష్ణంరాజు



షాద్‌నగర్‌టౌన్: యోగా దినోత్సవం ఆకారంలో జిల్లా పరిషత్ కుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు



కడ్తాల్ : మండల కేంద్రంలో యోగా చేస్తున్న కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల పోలీసులు



కేశంపేటలో..

## పేదలకు ఆహార పదార్థాల పంపిణీ



మండల పరిధిలోని కొనాపూర్‌లో శనివారం ఆల్ఫా ఒమెగా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆల్ఫా ఒమెగా సంస్థ దైవ సేవకులు కిరణ్ ఏలైజా, సంఘ సభ్యులు రవి పాల్గొన్నారు.

- ఆమనగల్లు, జూన్ 21

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి



కడ్తాల్, జూన్ 21: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ప్రణాళిక ప్రకారం చదువాలని నిర్మాణ ఫౌండేషన్ సంస్థ ఉపాధ్యక్షుడు శశికాంత్ అన్నారు. శనివారం కడ్తాల్ మండలంలోని రావిచేడ్, తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్, చంద్రధన, చుక్కాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్మాణ్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లోని 500 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు చామ్లా, శోభారాణి, బాలకోటి, సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, పర్వతాలు, శ్రీధర్, శివ, సంతోష్, రమేష్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన

### ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం, జూన్ 21 : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేకంగా కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని దండుమైలారం, ముకునూరు, రాయపోల్, పోల్కంపల్లి గ్రామాల్లో శనివారం ఆయన సుమారు రూ.2కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికోసం నిరంతరం పాటుపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రైతుభరోసా అందజేయాలి




మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సామెల్

ఇబ్రహీంపట్నం, జూన్ 21 : మండలంలోని రైతులందరికీ రైతుభరోసా ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సామెల్ డిమాండ్ చేశారు. శనివారం ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులకు రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో రైతులకు రైతుభరోసా నిలిపివేయటం సరైంది కాదన్నారు. ఔటర్ రింగ్‌రోడ్డుకు ఆనుకుని ఉన్న రంగారెడ్డిజిల్లాలోని 10 మండలాలకు రైతు భరోసా నిలిపివేశారని అన్నారు. హైదరాబాద్‌కు ఆనుకుని ఉన్న మండలాల్లోని రైతులు ఆకుకూరలు, కూరగాయలు పండించి చాలా అభివృద్ధి అయ్యారనే సాకుతో రైతు భరోసా నిలిపివేయటం సిగ్గుచేటని అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో 20వేల మంది రైతులకు రైతు భరోసా నిలిపివేశారన్నారు. ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి రైతులకు రైతుభరోసా అందజేయాలన్నారు. ఈ నెల 23న ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యుడు జంగయ్య, జగన్, నాయకులు గణేశ్, రమేశ్, ముసలయ్య, ప్రభాకర్, శ్రీకాంత్, వంశీ, వినయ్ తదితరులున్నారు.

## అదనపు బస్సులు నడపాలి

కడ్తాల్, జూన్ 21: తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి అదనపు బస్సులను నడపాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం మహేశ్వరం ఆర్టీసీ డిపో కార్యాలయంలో మేనేజర్ లక్ష్మీసుధ ను బీఆర్ఎస్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గట్టుఇప్పలపల్లి గ్రామం నుంచి హైదరాబాద్ సంతోశ్‌నగర్ వరకు మహేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రతిరోజూ రెండు ట్రిప్పులు నడుస్తుందని తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యార్థం బస్సు సర్వీసును అదనంగా మరో రెండు ట్రిప్పులకు పెంచాలని మేనేజర్‌ను కోరినట్లు వారు పేర్కొన్నారు. అదనపు ట్రిప్పులు పెంచేందుకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో మాజీ సర్పంచ్ జయమ్మవెంకటయ్య, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు జంగయ్య, నాయకులు శరత్‌చంద్ర, అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



డిపో మేనేజర్ లక్ష్మీసుధకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బస్ సర్వీస్‌ను పునరుద్ధరించాలి

తుర్కయాంజాల్, జూన్ 21: తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి సంఘీనగర్ నుంచి ఉమెన్స్ కాలేజ్ (కోటి) వరకు వెళ్లే 293(ఎస్) బస్సు సర్వీస్‌ను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శ్రీలత మిథాని బస్ డిపో మేనేజర్ శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

